ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:14.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ధైర్యసాహసాలను ప్రదర్శించిన అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన పలువురికి ప్రభుత్వం పతకాలను ప్రకటించింది.
2. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర, సుస్థిర సహకారం అవసరమని భారత్-ఆస్ట్రేలియా దేశాలు పేర్కొన్నాయి.
3. జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషాదా తాను సెప్టెంబర్ లో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.
4. కోల్ కత్తా వైద్యురాలి హత్యాచారం కేసులో కోల్ కత్తా పోలీస్ స్టేషన్ నుంచి **FIR** కాపీని స్వీకరించిన సీబీఐ తమ దర్యాప్తు ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి.

**GALLANTRY AND SERVICE MEDAL :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన ఒక వెయ్యి 37 మందికి ధైర్యసాహసాలు కనబరిచినందుకు ఇచ్చే పతకాలను, సర్వీస్ పతకాలను ప్రకటించారు. తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య చూపించిన ధైర్యసాహసాలకు గానూ రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినవారికి రాష్ట్రపతి అవార్డ్ లభిస్తుంది. గ్యాలెంటరీ అవార్డులను 213 మందికి ఇవ్వనున్నట్లు కేంద్రహోంమంత్రిత్వ శాఖ తెలిపింది. **(NSD)**

**PM- PARTITION REMEMBRANCE DAY:** మన స్వాతంత్ర్యం తర్వాత జరిగిన దేశ విభజన భయానక పరిస్థితిలను జాతి ఈరోజు గుర్తు చేసుకుంటోంది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మధ్యమంలో చేసిన ఒక పోస్ట్ లో.. దేశ విభజన సమయంలో అనేకమంది ప్రజలు తీవ్రమైన కష్టాలు పడ్డారని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలకు ఈరోజు నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. దేశ విభజన ద్వారా తీవ్రంగా నష్టపోయిన వారు తిరిగి తమ జీవితాలను నిర్మించుకోవడంలో సఫలమయ్యారని నరేంద్ర మోదీ

తెలిపారు. దేశంలో ఐక్యత, సోదరభావాన్ని నిరంతరం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రధానమంత్రి చెప్పారు. దేశ విభజన ద్వారా ప్రాణాలు కోల్పోయి, స్వస్థలాల నుంచి వలస వెళ్లిన వారి చిహ్నంగా ప్రభుత్వం 2021లో ప్రతి ఏటా ఆగస్ట్ 14న వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని నిర్ణయించిందని నరేంద్ర మోదీ గుర్తు చేశారు. **(NSD)**

**INDIA- AUSTRALIA :** ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర, సుస్థిర సహకారం అవసరమని భారత్-ఆస్ట్రేలియాలు పేర్కొన్నాయి. ఉగ్రవాద కార్యకలపాలను రెండు దేశాలూ ఖండించాయి. ఉగ్రవాద నిరోధక చర్యలపై నిన్న కొత్త ఢిల్లీలో జరిగిన ఇండో- ఆస్ట్రేలియా జాయింట్ వర్కింగ్ గ్రూప్ 14వ సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది. స్థానియా, ప్రాంతీయ, అంతర్జాతీయ ఉగ్రవాద ముప్పులపై ఇరు దేశాలు అభిప్రాయాలు పంచుకున్నారు. విదేశాంగ శాఖలోని ఉగ్రవాద నిరోధక విభాగం సంయుక్త కార్యదర్శి కేడీ దేవల్ తో ఆస్ట్రేలియా విదేశీ వ్యవహారాలు వాణిజ్య శాఖలోని ఉగ్రవాద వ్యతిరేక దౌత్య అధికారి రిచర్డ్ ఫిక్స్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మధ్య సమావేశం జరిగింది. **(NSD)**

**INDIA AMBASSADOR-YEMEN:** యెమెన్ లో భారత నూతన నాన్ రెసిడెంట్ రాయబారిగా డాక్టర్ సుహేల్ అజాజ్ ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన తన నియామక పత్రాలను ఆ దేశ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ షాయా మోసిన్ జిందానికి అందజేశారు. నిన్న సాయంత్రం జిందానిని కలుసుకున్నప్పుడు వారి మధ్య ఇరుదేశాల సంబంధాలపై, అలాగే పరస్పర ఆసక్తి గల అంశాలపై చర్చ జరిగింది. సౌదీ ఆరేబియాలోని రియాద్ కేంద్రంగా బాధ్యతలు నిర్వర్తిస్తునే డాక్టర్ ఖాన్.. యెమెన్ లో భారత ప్రయోజనాల కోసం ఈ కొత్త బాధ్యతలు నిర్వర్తిస్తారు. **(NSD)**

**SHAH – TRIPURA :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి చారిత్రత్మాక విజయాన్ని అందించినందుకు కేంద్రహోంమంత్రి అమిత్ షా, త్రిపుర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా అనుకూల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పార్టీని విజయపథంలో నడిపించిన త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహను, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ భట్టాచార్జీని అభినందించారు. **(NSD)**

**SHAH - HAR GHAR TIRANGA :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈరోజు తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ పౌరుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రజలు తమ ఇంటి వద్ద త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి సెల్ఫీ తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ప్రభుత్వం కోరింది. **(NSD)**

**JAPAN PM-RESIGN :** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిష్దా తాను సెప్టెంబర్ లో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఈరోజు విలేకర్ల సమావేశంలో ప్రకటిస్తూ.. అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి నూతన ఆరంభం అవసరమని అన్నారు. 67 ఏళ్ల LDP నేత సెప్టెంబర్ లో జరిగే పార్టీ నూతన నాయకుడి ఎన్నిక తర్వాత పదవి నుంచి వైదొలగవచ్చు. కాగా 2021లో ప్రధానమంత్రి పదవి చేపట్టిన కిష్దాకు అవినీతి ఆరోపణల కారణంగా పార్టీలో మద్దతు తగ్గింది. 1955 నుంచి దాదాపు వరుసగా అధికారంలో ఉన్న LDPలో నాయకులకు కిష్దా నిర్ణయం దిగ్భ్రాంతికి గురిచేసింది. **(NSD)**

**DOCTORS STRIKE CALLED OFF :** కోల్ కత్తాలో వైద్యురాలి హత్యకు నిరసనగా సమ్మె చేస్తున్న ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ –FORDA... తమ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించింది. కొత్తఢిల్లీలో ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాతో జరి గిన చర్చల తర్వాత ఫోర్డా ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు . ఈ సందర్భంగా ఫోర్డా అధ్యక్షుడు అవిరల్ మాతుర్ మాట్లాడుతూ ... తమ డిమాండ్లను నెరవేర్చడానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అంగీకారం తెలిపారని , నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేస్తామని , సానుకూలంగా హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు . ఇలా ఉండగా ఈ కేసుకు సంబంధించి కోల్ కత్తా పోలీస్ స్టేషన్ **FIR** కాపీని స్వీకరించిన సీబీఐ తమ దర్యాప్తు ప్రారంభించింది. ఘటనకు ముందు బాధిత వైద్యురాలితో పాటు కలిసి ఉన్న నలుగురు వైద్యులను సీబీఐ విచారించింది. ఈ కేసును సీబీఐ చేత దర్యాప్తు జరిపించాలని కోల్ కత్తా హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. **(NSD)**

**REV. HAJ APPLICATION :** 2025 సంవత్సరంలో జరిగే హాజ్ యాత్రకు సంబంధించి ఆన్ లైన్ దరఖాస్తులు అందుబాటులోకి వచ్చాయి. నిన్న న్యూఢిల్లీలో 2025కు సంబంధించిన హాజ్ అప్లికేషన్ ను కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి కిరణ్ రిజుజు, సహాయ మంత్రి జార్జ్ కురియన్ లు ఆవిష్కరించారు. అనంతరం రిజుజు విలేకర్లతో మాట్లాడుతూ.. హాజ్ యాత్ర -2025 కొరకు సౌదీ ఆరేబియా- మన దేశానికి ఒక లక్షా 75 వేల తీర్థయాత్రికుల కోటాను కేటాయించిందని తెలిపారు. ఈ సారి దరఖాస్తులను భారత హాజ్ కమిటీ వెబ్ సైట్ తో పాటు హాజ్ సువిధ యాప్ లో తొలిసారిగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. **(NSD)**

**ELECTION COMMISSION :** జమ్మూ కశ్మీర్ లో భద్రతా పరిస్థితిపై ఎన్నికల సంఘం ఈ రోజు కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లాతో సమావేశం నిర్వహిస్తుంది. ప్రధాన ఎన్నికల కమిషన్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం ఇటీవలే జమ్మూ కశ్మీర్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించింది. ఆ సందర్భంగా రాజీవ్ కుమార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... వీలైనంత త్వరలోనే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ఏ అంతర్గత, బహిర్గత శక్తులు అడ్డుకోలేవని ఆయన స్పష్టం చేశారు. **(NSD)**

**VINESH PHOGAT IOA HEARING :** 2024 ఒలింపిక్ కుస్తీ పోటీల్లో తనకు సంయుక్త రజత పతకం ఇవ్వాలని భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ దాఖలు చేసిన పిటిషన్ పై పారిస్ లోని కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ మరోసారి తన తీర్పును వాయిదా వేసింది. ఆగస్ట్ 16 న జరిగే తదుపరి విచారణ అనంతరం తీర్పు వెల్లడయ్యే అవకాశముందని భారత ఒలింపిక్ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. అయితే CAS తన తీర్పును గత ఆదివారమే వెల్లడించాల్సి ఉన్నప్పటికి ఆగస్ట్ 13కు తీర్పు వాయిదా పడింది. కాగా 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగాట్ 100 గ్రాముల అధిక బరువు ఉన్నారన్న కారణంగా సెమీ ఫైనల్స్ లో తన చేతిలో ఓటమి చెందిన క్యూబన్ రెజ్లర్ యూస్నెలిస్ గజ్మాన్ లోఫేజ్ కు ఫైనల్ లో ఆడటానికి అవకాశం లభించి నందున, లోఫేజ్ తో పాటు తనను సంయుక్త రజత పతక విజేతగా ప్రకటించాలని కోరుతూ వినేశ్ ఫోగాట్ CASలో పిటిషన్ దాఖలు చేశారు. **(NSD)**

**KATHMANDU-IDAY:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖాఠ్మాండులోని భారత దౌత్య కార్యాలయంలో అర్పితాదత్తా బృందం కథక్ నృత్యాన్ని ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో నేపాల్ సంస్కృతిక పర్యాటక, పౌర విమానాయన శాఖ మంత్రి భద్రీ ప్రసాద్ పాండే పాల్గొన్నారు. నేపాల్ సైన్యం దౌత్య వ్యవహారాలు, సంస్కృతిక సమాజం, పౌర సమాజం నుంచి ప్రముఖులు హాజరయ్యారు. రానున్న రోజుల్లో ఈ నృత్య బృందం నేపాల్ లోని బిర్గంజ్, హెతౌడా, బీరాట్ నగర్, పోకరాలో జరిగే కార్యక్రమాల్లో ప్రదర్శన ఇస్తుంది. **(NSD)**

**GALLANTRY AND SERVICE MEDAL :** One thousand 37 personnel of Police, Fire, Home Guard and Civil Defence and Correctional Services have been awarded Gallantry and Service Medals on the occasion of the Independence Day. Head Constable of Telangana Police, Chaduvu Yadaiah was awarded the President's Medal for Gallantry. President's Medal for Distinguished Service is awarded for special distinguished record in service whereas Medal for Meritorious Service is awarded for valuable service characterized by devotion to duty. The Home Ministry said, 213 personnel have been awarded Medal for Gallantry. It said, out of 94 President's Medal for Distinguished Service, 75 have been awarded to Police Service, eight to Fire Service, eight to Civil Defence and Home Guard Service

and three to Correctional Service. Seven hundred twenty nine personnel have been awarded Medal for Meritorious Service.

**PM- PARTITION REMEMBRANCE DAY :** Today is Partition Horrors Remembrance Day. It commemorates the victims and sufferings of people during the Partition of India in 1947. In a social media post, the Prime Minister Narendra Modi recalled the countless people who were impacted and greatly suffered due to the horrors of Partition. Mr. Modi said this is also a day to pay tributes to their courage, which illustrates the power of human resilience. He said that a lot of those impacted by Partition went on to rebuild their lives and attain immense success. The Prime Minister emphasized nation's commitment to protect the bonds of unity and brotherhood in the country. In a tribute to all those who lost their lives due to the partition of the nation and were displaced from their roots, the Government had decided in 2021 to observe 14th August every year as the day to commemorate their sacrifices.

**REV. HAJ APPLICATION :** The application form for Haj-2025 has been opened. People can apply till the 9th of next month. Minister of Minority Affairs Kiren Rijiju along with Minister of State for Minority Affairs **George Kurian** launched the Haj Application-2025 in New Delhi yesterday. Addressing the media following the launch, Mr. Rijiju said, Saudi Arabia has allotted a quota of over 1.75 lakh to India for Haj-2025. He highlighted that for the first time, the applications have been invited on the Haj Suvidha App in addition to the website of Haj Committee of India.

**DOCTORS STRIKE CALLED OFF :**The Federation of Resident Doctors Association (FORDA) has decided to call off their strike over Kolkata doctor's murder incident. A decision in this regard was taken after a delegation of FORDA met Union Health Minister Jagat Prakash Nadda in New Delhi. The doctors from across the country were protesting over the incident since Monday. Talking to media after the meeting, FORDA President Aviral Mathur said, the Health Minister has assured that their demands would be addressed in a time-bound manner. Meanwhile, a CBI team has begun investigation into the case after collecting the FIR copy from the Tala police station in Kolkata in West Bengal. The team yesterday interrogated four doctors who were with the deceased doctor before the incident and other persons related to the case. The Calcutta High Court ordered a CBI investigation into the case.

**ELECTION COMMISSION :**The Election Commission will hold a meeting with Union Home Secretary Ajay Bhalla today to review the security situation in Jammu and Kashmir. The Commission, led by Chief Election Commissioner Rajiv Kumar recently visited the Union Territory and reviewed the poll preparations. During a press conference in Jammu, Mr. Kumar emphasized that the Commission is committed to holding the elections in J&K at the earliest. He asserted that no outside or internal forces can derail the electoral India and Australia have strongly condemned terrorism in all its forms and emphasized the need for strengthening international cooperation to combat terrorism in a comprehensive and sustained manner. The statement comes after the 14th meeting of the India-Australia Joint Working Group on Counter-Terrorism held in New Delhi yesterday. The External Affairs Ministry said, the two sides condemned the use of terrorist proxies for cross-border terrorism. Both the countries also exchanged views on domestic, regional, and global terrorism threat assessments. Joint Secretary for Counter-Terrorism at the Ministry of External Affairs, K.D. Dewal and Ambassador for Counter-Terrorism at the Department of Foreign Affairs and Trade of Australia Richard Feakes led their respective delegations.

**SHAH – TRIPURA :** Union Home Minister Amit Shah has expressed gratitude to the people of Tripura for blessing the BJP with a historic victory in the local body elections. In a social media post,

Mr Shah said, this victory belongs to the people of Tripura. He congratulated Chief Minister of Tripura Dr Manik Saha, state BJP President Rajiv Bhattacharjee and party workers for their untiring efforts to carry BJP government's pro-development initiatives to the people.

**KATHMANDU-IDAY :** Embassy of India hosted a Kathak Dance performance by Arpita Dutta and her troupe from India, as part of the celebrations of India's 78th Independence Day. The event was graced by Minister for Culture, Tourism and Civil Aviation of Nepal, Badri Prasad Pandey. The audience included distinguished members of the Government of Nepal, the Nepali Army, diplomatic community, cultural fraternity, media and civil society. The dance troupe will continue their Nepal tour with performances scheduled in Birgunj, Hetauda, Biratnagar, and Pokhara over the coming days.

**JAPAN PM-RESIGN :** Japanese Prime Minister Fumio Kishida said he would step down in September. Announcing his decision not to seek re election at a press conference today Mr Kishida said the ruling Liberal Democratic Party(LDP) needs a new start. The 67-year-old LDP veteran is expected to step down as Prime Minister after the party elects a new leader in September. Support for Mr Kishida, who has been Prime Minister since 2021, has fallen in the wake of a corruption scandal involving his party. The party has been in power almost continuously since 1955 even as LDP leaders were shocked by Mr Kishida's announcement.

**SHAH - HAR GHAR TIRANGA:** Union Home Minister Amit Shah today hoisted the Tricolour at his residence in News Delhi, as part of Har Ghar Tiranga campaign. The campaign is being celebrated across the country from 9th to 15th August to bolster a sense of patriotism within the citizens. The government has urged people to hoist Tiranga at their homes and take a selfie with the Tiranga and upload it on the Har Ghar Tiranga website.

**INDIA AMBASSADOR-YEMEN :** Dr. Suhel Ajaz Khan, India's newly appointed non-resident Ambassador to Yemen, has presented copy of his credentials to Yemen's Minister of Foreign Affairs and Expatriates, Dr. Shaya Mohsin Zindani. During their meeting held last evening, Ambassador Khan and Foreign Minister Zindani discussed India-Yemen relations and other issues of mutual interest. Dr. Khan in his new role will represent India's interests in Yemen while being based in Riyadh, Saudi Arabia. He currently serves as India's Ambassador to Saudi Arabia. His concurrent accreditation to Yemen reflects India's diplomatic approach in the region. The Embassy of India in Sana'a has been temporarily functioning from a camp office in Djibouti since 2015 due to the political and security situation in Yemen.